క్లుప్తంగా

కోదండ రామాలయంలో రేపు అన్న సమారాధన

మాచర్ల: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిలో గల కోదండ రామాలయంలో శ్రీరాముల వారి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులు విడేల సుందరరావు, చిల్లంచర్ల సత్యనారాయణ, అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16వ తేదీ ఆదివారం ప్రత్యేక పూజలు, పుష్పశయ్య, అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



రెంటచింతల: స్థానిక శివాలయం ఆవరణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శివాలయం ప్రధాన అర్చకులు వెల్లటూరి నాగేశ్వర శర్మ నేతృత్వంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వేకువ జామున 5గం .ల నుంచి వివిధ రకాల అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వందలాదిమంది భక్తులకు పులిహారం పంపిణీ చేశారు. సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానం చైర్మన్ బొద్దూరి బ్రహ్మారెడ్డి, గుండా రాము, గుండా జనార్దన్‌రావు, సైదులు తదితర పాలకమండలి సభ్యులు వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వామపక్షాల నిరసన ర్యాలీ



మాచర్ల: బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను మతోన్మాదాన్ని ప్రేరేపిస్తోందని, అందుకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే నిరసన ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాచర్ల పట్టణంలో సీపీఐ నాయకులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సీపీఎం నాయకులు బండ్ల మహేష్, ఎస్ లక్ష్మయ్య, సీపీఐ నాయకులు మిద్దెపోగు బాబురావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అంతకుముందు డా'' బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి జరిపారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



విజయపురిసౌత్: స్థానిక కృష్ణవేణి పుష్కరఘాట్ సమీపంలో వేంచేసియున్న రుక్మిణి సమేత శ్రీకృష్ణ భగవాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితుల మంత్రోచ్చారణలు, భాజా భజంత్రీలు మధ్య శ్రీ రుక్మిణి సమేత శ్రీ కృష్ణ కల్యాణాన్ని జరిపారు. ముందుగా నిత్యహోమం బలిహారణ, ఎదురుకోల కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం వేళ సాముహిక విష్ణు సహస్తనామ స్తోత్ర పారాయణం గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త ముప్పా వెంకటేశ్వరరావు శ్రీ కృష్ణ భక్త బృందంచే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మహిళ మెడలో చెయిన్ అపహరించిన అగంతకుడు

దుర్గి: మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామంలో శుక్రవారం తెల్లవారుఝామున ఓ మహిళ మెడలో చెయిన్ బలవంతంగా లాక్కెళ్లిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన కొక్కిరెక్కల అరుణ అనే మహిళ ఇంటి బయట కుటుంబ సభ్యులతో నిద్రిస్తుండగా ఓ యువకుడు మెడలోని చెయిన్ బలవంతంగా లాక్కెల్లాడు. బంగారం చెయిన్ 22 గ్రాములు ఉంటుంది. వెంటనే మేల్కొని మహిళ కేకలు వేయడంతో యువకుడు బైక్ పై పరారైనట్లు బాధితురాలు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

శావల్యాపురం: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని పొట్లూరులో ఈనెల 15న నిర్వహించనున్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల వేడుకలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట ఎస్ఐ గల్లా రవికృష్ణ ఉన్నారు.

ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

ఎమ్మెల్యే కాసు, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు

పిడుగురాళ్ల: అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్ అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయులు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఎంతో మందికి ప్రయోజనం కలిగిందన్నారు. ఎంతో మందికి హక్కులను కల్పించడం జరిగిందన్నారు. నిరుపేదలకు మా బిడ్డల తలరాతలు మారుతాయా అని ఎదురు చూసిన వారందరికి రాజ్యాంగం స్ఫూర్తిని నింపిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, పట్టణ మండల కన్వీనర్‌లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, పట్టణ టౌన్ యూత్ అధ్యక్షులు మందా సుధీర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌కొమ్ము ముక్కంటి, మున్సిపల్ డీఈ సత్యనారాయణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల: నియోజక వర్గంలోని పట్టణం, ఆయా మండలాల్లో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ పార్కులో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు మాచర్ల చిన ఏసోబు, మందా సంతోష్‌తో పాటు పలువురు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

బహుజన పోరాట సమితి ఆధ్వర్యంలో

అంబేద్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసిన అనంతరం పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో కందుకూరి మధు, దానం బాబు, కడియం కిషోర్, కందుకూరి రవి, బొల్లెద్దుల బాబు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో, ఆర్టీసీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని మార్కెట్ యార్డులో చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, పోలూరి నరసింహారావుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్, గ్యారేజిలలో డీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు.

మాచర్ల రూరల్: భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రపంచ దేశాల్లోనే భారత్‌కు గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు డా బీఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని వైస్ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, ఎంపీడీఓ కోటేశ్వరరావులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కొత్తపల్లి గ్రామంలో విగ్రహానికి, ఎంపీడీఓ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడారు.

మాచవరం: భరతజాతి గర్వించదగిన ప్రపంచ మహామేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శనీయుడని స్థానిక సర్పంచ్ రాగిడి నరేష్ అన్నారు. దళిత యూత్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని మండపాల సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామంటూ నినాదాలతో, డీజెలతో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పలు గ్రామాల్లోని సచివాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పిన్నెల్లి, పిల్లుట్ల, మల్లవోలు, చెన్నాయపాలెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత దేశానికి, అట్టడుగు వర్గాలకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. పలు చోట్ల పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కారెంపూడి: ప్రపంచ మేధావి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జన్మదినోత్సవాన్ని శుక్రవారం స్థానిక దళిత వాడ పాఠశాల ఆవరణలోని ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మర్రి శేషయ్య, అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ షేక్ షఫీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, బొమ్మిన హనుమయ్య, కొమ్ము చంద్రశేఖర్, అంతరగడ్డ ఏసోబు, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమెర పిచ్చెయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

దాచేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేయాలని జెడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, ఎంపీపీ కటకం జయశ్రీ, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి తదితరులు పూలదండలు వేసి నివాళ్లర్పించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జంగా సురేష్, కూసం నాగిరెడ్డి, వినుకొండ కోటేశ్వరరావు, ఎంపీటీసీలు షేక్ ఆదాం సాహెబ్, నంద్యాల వీరారెడ్డి, కౌన్సిలర్లు నాగుబండి గురువులు, చాట్ల క్రాంతికుమార్, కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు యర్రంశెట్టి సైదారావు, బుగ్గల జానీ పాల్గొన్నారు.

విజయపురిసౌత్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని విజయపురిసౌత్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ సోడాబత్తిన వేణుగోపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు, బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేక చట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ముందుగా ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ పి లక్ష్మయ్య, ఇరిగేషన్ ఈఈ సాల్మన్‌రాజు, ఏఈ నరసింహామూర్తి, బొబ్బిలి చంద్రశేఖర్, రాంప్రసాద్, పిల్లి పద్మారావు, జ్యోతి నారాయణ, చిన్నబాబు, గుర్రం సాగర్, కె నాగేంద్రబాబు, రాజేంద్రప్రసాద్, చింతమళ్ళ నాగమణి పాల్గొన్నారు.

పాలువాయి(రెంటచింతల): అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జై భీమ్ అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొడుగు సైదులు, వైఎస్సీర్ సీపీ సీనియర్ నాయకులు మండలపు హనిమిరెడ్డి, వట్టి రామిరెడ్డి, రాఘవరెడ్డి, కమిటీ అధ్యక్షులు దాసరి బుజ్జి, ప్రధాన కార్యదర్శి భీమవరపు లక్ష్మణ్, కోశాధికారి నేనావత్ బాబూనాయక్, భగవాన్ దాసు, తదితరులు పాల్గొన్నారు.

గురజాల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను పాటించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గురజాల-దాచేపల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ కలకండ అంద్రెయ్య అన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ నందు శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోని విలువైన రాజ్యాంగం భారతదేశానికి ఉందంటే అది అంబేద్కర్ కృషి ఫలితమేనన్నారు. కార్యక్రమంలో బండి వీరభద్రుడు, శ్రీనివాసరెడ్డి,కత్తి చలమరాజు, కె ప్రభుదాసు, చల్లా రామిరెడ్డి, బారెడ్డి నాగిరెడ్డి, జక్కా చెన్నకేశవులు, సీహెచ్ సురేష్, కర్రా గిరిబాబు, తదితరులున్నారు. మరియు రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహంకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ కెబిఎస్ ప్రగతి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రెంటచింతల: భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని ఆమె జెట్టిపాలెం గ్రామంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ దవులూరి ఉదయ కుమారి రమేష్, పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. అణగారిన జాతులను అత్యంత ప్రభావితం చేసిన మహావ్యక్తి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేద్కర్ అని కొనియాడారు. సత్రశాల వద్ద ఉన్న ఏపి జెన్‌కో నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ కె. వెంకట రమణ పూలమాలలు వేసి మాట్లాడారు.

దుర్గి: భారత రత్న డా బీఆర్ అంబేద్కర్ జయంతిని శుక్రవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దుర్గి సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ తోటకూర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కారెంపూడిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మర్రి శేషయ్య, స్థానికులు



విజయపురిసౌత్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ప్రొఫెసర్ వేణుగోపాల్, లక్ష్మయ్య



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి, హనిమిరెడ్డి



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



దాచేపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మాచవరంలో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జెట్టిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి మాట్లాడుతున్న ఎంపీపీ చౌడేశ్వరి



అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కౌన్సిలర్లు

పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య తీర్చేలా చూస్తాం

పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

పిడుగురాళ్ల: పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపారస్తులంతా గమనించి ముందుగా రాత్రి సమయాల్లో సరులను తీసుకుని వచ్చేవిధంగా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను ఖలీల్ దాబా వద్ద నుంచి పిల్లుట్ల రోడ్డు మీదుగా తరలించడం జరుగుతుందన్నారు. భారీ వాహనాలు పట్టణంలోకి రావడం వల్ల ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుందన్నారు. దీని వల్ల ప్రజలకు సుమారు 148 ప్రమాదాలు జరిగాయని తెలియజేశారు. ఇప్పుడు ఉన్న రెండు లైన్స్‌ను 6 లైన్స్‌గా మార్చవచ్చునన్నారు. 2.8 కిలో మీటర్ల మేరా ట్రాఫిక్ సమస్య పరిష్కరించవచ్చునన్నారు. రెండు పక్క కొంత సమయం వరకు ట్రాఫిక్ సమస్య ఉంటుందని ఆయన తెలియజేశారు. సైన్ బోర్డులు, ట్రాఫిక్ రూల్స్ బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నేషనల్ హైవే వారిని కూడా పిలిపించి వారి ద్వారా కూడా కొంత ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి, పేకాట వంటి వాడితే వారిపై రాత్రి సమయాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ ఆంజనేయులు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి వార్షికోత్సవం

దుర్గి: అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ట 22వ వార్షికోత్సవాన్ని దుర్గిలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉద యం 5గం''ల నుంచి స్వామి వారికి 18 రకాల సుగంధ ద్రవ్యాలుతో అభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికి భక్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధాన అర్చకులు తిరుమల వెంకట నరసింహాచార్యులు ఆధ్వర్యంలో సాయంత్ర స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. వెలిదండి గోపాల్, యకీల బుచ్చిబాబు, తోట మూర్తి వెలిదండి చంద్రజ్యోతి , శ్రీను పాల్గొన్నారు.

బాలునాయక్‌ను సన్మానించిన ఉద్యోగస్తులు



పిడుగురాళ్లరూరల్: అఖిల భారత గిరిజన ఉద్యోగాల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పల్నాడు జిల్ల వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్టు డైరెక్టర్ బాణావత్తు బాలునాయక్, ఉద్యోగ సంఘాలు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వైఎస్సార్ క్రాంతి పథం పిడుగురాళ్ల మండల సమైఖ్య కార్యాలయంలో పీడీ బాలునాయక్‌ను సర్ప్ ఉద్యోగ సంఘాలు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ యూనియన్ సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలకు అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. డీపీఎంలు హనుమన్‌నాయక్, ఏపీఎంలు శివకుమార్, జయరాం, సీసీలు పల్నాడు జిల్లా వైఎస్సార్ క్రాంతి పథం సీసీ యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, ప్రభావతి, సుజాత, సుభాని, సీతారామయ్య, నాగమల్లేశ్వరి, వీరకుమారి, ఏసుదాసు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

గురజాల : వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురజాల మండలం గంగవరం గ్రామానికి చెందిన చలవాది శివ నాగజ్యోతి, జనార్ధనపురం గ్రామానికి చెందిన కొనకంచి దుర్గాప్రసాద్‌లు గత 7 సంవత్సరాల క్రితం ప్రేమించి వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు మగ సంతానం కలరు. గత కొంతకాలంగా దుర్గా ప్రసాద్‌కు తన భార్యపై అనుమానంతో వారి యిరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. గత కొన్ని నెలలు శివ నాగజ్యోతి పుట్టింటి వద్దే ఉంటున్నది. పెద్దలు వారి భవిష్యత్తుతో పాటు వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని గత కొద్ది రోజులు క్రితం కాపురం సరిగ్గా చేసుకోవాలని చెప్పి శివనాగజ్యోతి, దుర్గాప్రసాద్‌లకు చెప్పి పంపించారు. 13వ తేదీన గురువారం పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో గల అయ్యప్ప స్వామి గుడికి వెళ్లి మార్గం మధ్యలో దాచేపల్లిలో శివనాగజ్యోతి సెల్ ఫోన్ రిపేర్ చేసుకోవడానికి దుకాణం వద్దకు వెళ్లింది. భార్యపై అనుమానం రావడంతో సెల్‌ఫోన్ షాపు వద్దకు దుర్గా ప్రసాద్ వెళ్లి ఇష్టం వచ్చినట్లు తిట్టి కొట్టాడని 14వ తేదీన భర్తకు తనపై అనుమానం పెంచుకుని ఇబ్బందులు పెడుతున్నాడని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఊరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని భర్త దుర్గా ప్రసాద్ తమ్ముడు చంద్రశేఖర్ చలవాది ఉమా శంకర్‌కు ఫోన్ చేసి చెప్పడంతో హుటాహుటిన జనార్ధనపురంకు వెళ్లి చూశారు. మృతురాలి తండ్రి ఉమా శేఖర్ తన కుమార్తె చావుకు తన అల్లుడు అని కేసు పెట్టారు. ఎస్ఐ బి అశోక్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు.

జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం



రెంటచింతలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి అపూర్వస్పందన లభిస్తుందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె రెంటచింతలలోని ఆరోగ్యపురం, ఫాతిమానగర్ కాలనీలలో గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గృహ సారథులు ప్రజలతో మమేకమై సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు లక్ష్మారెడ్డి, బూసిరెడ్డి, గూలి వెంకటరెడ్డి, గుండా కిశోర్, షేక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడి: మండలంలోని కాచవరంలో ప్రతి గడప 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి మద్దతు పలికింది. శుక్రవారంతో గ్రామంలో 327 గడపల్లో పర్యటన కార్యక్రమం పూర్తి చేశారు. గ్రామ సర్పంచ్ నవులూరి వాణిలక్ష్మయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్ వెన్నపూసల జగన్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో గృహ సారథులు, వలంటీర్లు గ్రామంలో పర్యటనను విజయవంతంగా పూర్తి చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పట్ల ప్రజల అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సంక్షేమం ఇలాగే కొనసాగాలని తమకు పాలన బాగా నచ్చిందని గ్రామస్తులు భరోసా నిచ్చారు. అందుకు గుర్తుగా మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను తమ గడపలకు అంటించుకున్నారు. సీఎంకు మద్దతు తెలుపుతూ టోల్‌ఫ్రీ నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టపాటి అంకిరెడ్డి, తెప్పాల తిరుపతిరెడ్డి, జక్కిరెడ్డి నాగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, హనుమంతరెడ్డి, మాజీ సర్పంచ్‌లు దిబ్బమడుగు కృష్ణమూర్తి, దిబ్బమడుగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం ఎస్సీ కాలనీలో గడపలకు వెళ్లి అక్కడున్న 40 గడపల్లో ప్రభుత్వానికి కాలనీవాసుల నుంచి మద్దతు స్వీకరించారు.

దుర్గి: మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఆయా గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజా ప్రతిధులను కలుపుకుని జగనన్నే మా నమ్మకం అంటూ ప్రతి ఇంట ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం అడిగొప్పల, ముటుకూరు ఆత్మకూరు, దుర్గి, ధర్మవరం, పోలేపల్లి తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని ప్రచారాన్ని కొనసాగించాయి. ముటుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గుంది నాసరయ్య, గ్రామ సచివాలయాలకు కన్వీనర్ కట్టబోయిన కొల్లి హనుమయ్య, పుట్ట మారుతి, నాయకులు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

దాచేపల్లి : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. నడికుడిలోని పలు వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమాల్లో కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, నాయకులు పల్లపు హనుమంతరావు, శ్రీరాములు, కొగంటి మణికంత, నాళం శ్రీనివాసరావు, వంకాయలపాటి పిచ్చయ్య, బొల్లంపల్లి ఏసుదానం, శ్రీపతి ఏసురత్నం, వేల్పుల మల్లి, ఉరే ముత్తయ్య, వేల్పుల యాకోబు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

రెంటాల(రెంటచింతల): మారుమూల రెంటాల గ్రామంలో శ్రీ కామాక్షి ఐ కేర్ (చెరుకుపల్లి) వారు ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినంద నీయమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రెంటాల పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.